6_6.qxd 3/10/2026 12:36 AM Page 1



## నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**
స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థులు లెడ్ కాన్ఫిడెన్స్‌లో ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పల్నాడు జిల్లా క్లస్టర్ ప్రిన్సిపల్ జానకిరామిరెడ్డి, ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, ప్రీ ప్రైమరీ జిల్లా ఆర్‌అండ్ డీ ఇన్‌ఛార్జి మరియ, జెడ్ సీవో రిహానీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏ పాఠశాలలో లేని విధంగా నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల పట్ల అంకితభావంతో కూడిన విద్యా ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో లెసన్‌ప్లానింగ్ ద్వారా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ గడచిని తొమ్మిది నెలల్లో విద్యార్థులు నేర్చుకున్న విద్యను ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించి, అతిథులకు, తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రిహానీ, ఇన్‌ఛార్జి రాజేశ్వరి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పోస్టాఫీసులో సంతకాల సేకరణ చేసిన పత్రాలను పోస్టు చేయటానికి

## అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

### - వాణిజ్య ఒప్పందం నిరసనగా సంతకాల సేకరణ చేసి

### ప్రభుత్వానికి పంపిన ఏపి రైతు సంఘం నాయకులు



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త**
సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎమ్) ఎపి కమిటీ అధ్వర్యంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము రైతుల బహిరంగ లేఖ ద్వారా మరియు సంతాకాల సేకరణ చేసి పంపటం జరిగింది. ఈ సందర్భంగా వారు వివరిస్తూ భారతఅమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఏ)పై సంతకం చేయడం వల్ల కలిగే ఘోర ప్రమాదం ఉందని, భారత వ్యవసాయం మరియు చిన్న ఉత్పత్తిదారులను నాశనం చేసే అమెరికా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయవద్దని ప్రధాని నరేంద్ర మోదీ గారిని ఆదేశించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని, బహుళజాతి సంస్థల దోపిడీకి వ్యవసాయ రంగాన్ని తెరవడం ద్వారా దేశ స్వావలంబన, సార్వభౌమాధికారాన్ని ప్రమాదంలోకి నెట్టినందుకు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ను పదవి నుండి తొలగించాలి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన భారత అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఏ) కారణంగా, భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద శక్తుల ఒత్తిడికి లోనై, దేశ స్వావలంబనను మరియు సార్వభౌమాధికారాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెట్టిన అత్యంత ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. ట్రంప్ చేసిన ప్రకటన ద్వారా,మధ్యంతర ఒప్పందంలో అంగీకరించిన నిబంధనలు భారత ఆర్థిక వ్యవస్థకు,రైతులకు తీవ్రంగా హానికరమైనవని స్పష్టమవుతోంది. అయినప్పటికీ భారత ప్రభుత్వం ఆనిబంధనల గురించి పూర్తిగా మౌనం వహించడం దురుద్దేశపూరితంగా కనిపిస్తోందని, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చేసిన ప్రకటనలు చూస్తే, భారత ప్రభుత్వం అమెరికా ఆదేశాలకు ఎదురు నిలవలేకపోతున్నదా లేదా నిలవదలచుకోలేదా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఒక సామ్రాజ్యవాద సూపర్ పవర్ ముందు ఇలా తలవంచడం రైతు సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన భారతఅమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం(బిటిఏ)ని వ్యతిరేకిస్తూ రాష్ట్రపతి సంయుక్త కిసాన్ మోర్చా ( ఏఎస్ కె ఎమ్ ) పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంఆధ్వర్యంలో ఎడ్లపాడు మండల రైతు సంఘం మండలంలోని ఏడు గ్రామాల రైతులు సంతకాల సేకరణ చేసి బహిరంగ లేఖలను పోస్టు ద్వారా రాష్ట్రపతి భవనానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కల్లూరి రామారావు, శ్రీనివాస్ రెడ్డి, పోపూరి పుల్లారావు, నూతలపాటి సుబ్రామూర్తి, జిల్లా కమిటీ సభ్యులు సిఐటియూ నాయకులు రామిశెట్టి ఆంజనేయులు, నూతలపాటి కాళిదాసు, పీటర్,జరుగుల శంకర్రావు ,జై రావు,కృష్ణారెడ్డి,సుభాని,అనీలు, కల్లూరి రామస్వామి,బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### లెప్రసీ కాలనీ వాసులకు లెప్రసీ కిట్లు అందజేస్తున్న దాతలు

### - లెప్రసీ కాలనీ వాసులకు అర్ధిక సహకారం, మెడిసన్ కిట్లు పంపిణీ



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బున్నీ నగర్ లెప్రసీ కాలనీ వాసులకు ఏలూరుకు చెందిన చందర విష్ణువర్ధనరావు 32మంది కాలనీ వాసులకు అర్ధిక సహకారం మరియు పాదరక్షలు, అల్సర్ కిట్లు అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ ఎవి బాషా మాట్లాడుతూ కాలనీ వాసులకు అత్యంత అవసరమైన వస్తువులను దాత విష్టువర్ధనరావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి అందజేయటం జరిగిందని, వారికి అభినందనలు తెలియజేయటం జరిగిందన్నారు. కాలనీ ప్రెసిడెంట్ శాంతిరాజు మరియు పాస్టర్ కృష్ణ మాట్లాడుతూ తమ కాలనీ వాసులకు నిత్యం అవసరమైన వాటిని గుర్తించి అందజేయటం అనేది చాలా గొప్పవిషయమని, దాత ముందుకు వచ్చి అందజేయటం అభినందనీయ మన్నారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, సంస్ద నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో రైతులకు
## పట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ.....చీఫ్‌విప్ జీ.వీ



**నూజెండ్ల,మార్చి9,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా మండలంలోని పమిడిపాడు గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని రీసర్వే పూర్తయిన రైతులకు,ప్రజల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వయంగా పంపిణీ చేశారు. రీసర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని,రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయని జీ.వీ పేర్కొన్నారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన ఈ పాస్ పుస్తకాలు రైతులకు కొండంత అండగా ఉంటాయని తెలిపారు. అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియకు ఉత్తమ మహిళా పురస్కారం



**చిలకలూరిపేట, మార్చి 9 ,ప్రభాతవార్త**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లాలో సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అసోసియేట్ డైరెక్టర్ రి. విష్ణుప్రియ కి అరుదైన గౌరవం దక్కింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా చేతుల మీదుగా ఆమె ఉత్తమ మహిళా అవార్డును అందుకున్నారు. సేవా పథంలో అగ్రగామి గడచిన కాలంలో అసిస్ట్ సంస్థ ద్వారా పల్నాడు జిల్లా వ్యాప్తంగా విష్ణుప్రియ అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారు. జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లా గారు విష్ణుప్రియ గారిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న మహిళలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్ గారికి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ విష్ణుప్రియ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**చిలకలూరిపేట, మార్చి 9, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ అఫ్ చిలకలూరిపేట మరియు క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఆరుగురు మహిళా మనులకి రోటరీ భవన్‌లో సత్కరించడం జరిగింది . డాక్టర్ కందిమల్ల జయమ్మ, షేక్ రమీజా రెవెన్యూ ఇన్స్పెక్టర్ డాక్టర బి ప్రశాంతి సివి లె అసిస్టెంట్ సర్జన్ బి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో మార్టూరు,కోలా విజయలక్ష్మి, రిటైర్డ్ లెక్చరర్ వీరిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు ప్రసాదు ప్రసాదు ఉప్పుటూరి కార్యదర్శి బోడి రామసుబ్బారావు ఇన్నర్ విల్ ప్రెసిడెంట్ నార్నే జయలక్ష్మి, సెక్రటరీ చెన్నుపాటి చైతన్య మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

### చిలకలూరిపేటలో పైప్‌లైన్ లీకేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**చిలకలూరిపేట, మార్చి 9 ప్రభాతవార్త**
పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన లీకేజీలను అరికట్టాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫన్నీ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పైప్‌లైన్ మరమ్మతు పనులను చైర్మన్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మోమిన్ బజార్, నెహ్రూ నగర్ రైస్ మిల్లు, మరియు గుర్రాలచావిడి ప్రాంతాల్లో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలను రిపేర్ చేస్తున్న పనులను పర్యవేక్షించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకూడదని, యుద్ధప్రతిపాదికన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు మరియు లైన్‌మెన్‌లకు సూచించారు. పట్టణంలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, లీకేజీల వల్ల నీరు వృథా కాకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. మరమ్మతు పనులను వేగవంతం చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

**చిలకలూరిపేట, మార్చి 9 ,ప్రభాతవార్త**
చిలకలూరిపేట మండలం రాజపేట గ్రామంలో సయ్యద్ సుభాని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ షేక్ కరీముల్లా గారు, చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , క్లస్టర్ ఇంచార్జి గంజి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ ఇబ్రాహీం హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలోఇఫ్తార్ విందు కార్యక్రమాలు సామరస్యాన్ని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు.



## వైద్యరంగంలో గ్రామీణ వైద్యుల పాత్ర గొప్పది

### - డాక్టర్ వంశీనాథరెడ్డి



**నకరికల్లు, మార్చి 9 ప్రభాతవార్త**
ప్రాథమిక వైద్యంలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకమైందని వారికి ప్రభుత్వం గుర్తింపునివ్వడం సమంజసమని డాక్టర్ వంశీ నాథ్‌రెడ్డి అన్నారు.ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్‌ఎంపి(ఐ) పిఎంపి 213/84 ఆధ్వర్యంలో ఏషియన్ హాస్పిటల్స్ నరసరావుపేట వారి సౌజన్యంతోబి ఎముకలు, నరములు, గర్భకోశ వ్యాధులపై ఆర్‌ఎంపి, పీఎంపీ వైద్యులకు సోమవారం నకరికల్లులో అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో ఏషియన్ హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ వంశీనాథరెడ్డి మాట్లాడుతూ వయసుతో పని లేకుండా ప్రస్తుత కాలంలో మోకాలు, కీలు నొప్పి వస్తుందన్నారు. కీలు అరుగుదల దశను బట్టి వైద్య చికిత్స ఉంటుందని తెలిపారు. అదేవిధంగా గర్భకోశ వ్యాధులను ప్రాథమికంగా గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చన్నారు. అనంతరం గ్రామీణ వైద్యులు వ్యక్తం చేసిన పలు సందేహాలను నివృత్తి చేశారు. నరసరావుపేట వినుకొండ రోడ్ లోని ఏషియన్ హాస్పిటల్స్ వివిధ మెడికల్ విభాగాలలో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వంశీనాథరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజీ, కార్యదర్శి షేక్ సైదా, ట్రెజరర్ సరికొండ అన్నాజరాజు,కమ్యూనికేటర్ ఆరేటి నాగేశ్వరరావు,నకరికల్లు,నరసరావుపేట అధ్యక్షులు ఎస్.వీరాంజనేయులు,బాపతు చెన్నారెడ్డి, కార్యదర్శులు ఆచారి, వెంకట్రావు, గౌరవ అధ్యక్షులు చింతపల్లి ఫకీర్ అహ్మద్, గౌరవ సలహాదారులు వెంకటరెడ్డి, రమణా రెడ్డి, చంద్రశేఖరాచారి, రాజేంద్ర ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన 40 మంది జేఎన్టీయూ విద్యార్థులు



**నరసరావుపేట టౌన్, మార్చి 9, ప్రభాతవార్త**
జేఎన్టీయూకే కళాశాల, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం రక్తదానం చేశారు.కళాశాల అధ్యాపకులు విద్యార్థుల,సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎంఆర్. శేషగిరిరావు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.పి.రాజు తెలిపారు. కళాశాల తరపున స్వచ్ఛందంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. జేఎన్టీయూ విద్యార్థుల సహకారంతో ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులకు రెడ్ క్రాస్ తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ ప్రశంసా పత్రం చాలా విలువైనదని దీని ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ అధికారి పి. వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### టీడీపీ ప్రమాద భీమా నగదు చెక్కు అందించిన ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల, మార్చి 9 ప్రభాతవార్త**
మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన రావిపాటి వెంకట్రావమ్మ టీడీపీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. ఈమె గతేడాది సెప్టెంబరు 21వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు.దీంతో టీడీపీ ప్రమాద భీమా నగదు రూ.5 లక్షల చెక్కును వెంకట్రావమ్మ కుటుంబసభ్యులకు సోమవారం పిడుగురాళ్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ టీడీపీ అన్నారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తల సంక్షేమానికి సహాయనిధిని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేల్దారి కార్మికుడు మృతి

**చిలకలూరిపేట, మార్చి 9 ప్రభాతవార్త**
చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో కల్యాణి బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా రావి చెట్టు కింద ఒక వ్యక్తి చనిపోయి కనుగొనబడ్డాడు. గణపవరం గ్రామానికి చెందిన ఇతను బేల్దారి పనులు చేస్తున్నాడని స్థానికులు తెలిపారు.సమాచారం అందగానే చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ పీ సురేష్ నేతృత్వంలో పోలీసు బృందం స్థలానికి చేరుకుని పరిశీలించింది. మృతుడి ఆచూకీ, వివరాలు తెలిసినవారు పట్టణ సీఐ 9440796227 నంబర్‌కు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.



## మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా మార్చాలన్నదే చంద్రబాబు ధృఢ సంకల్పం : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 9 ప్రభాతవార్త:**
కూటమిప్రభుత్వం తీసుకొచ్చే లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర ఆదాయం పెరిగి.. స్త్రీ శిశు సంక్షేమం రెట్టింపవుతుందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని భవిష్యత్‌లో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి విరివిగా వినియోగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి స్పష్టం చేశారు.స్వయం సహాయకసంఘాల ఆధ్వర్యంలో డీ ఆర్ డీఏ విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఏ.ఎమ్.జీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి,తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన 22.33 కోట్ల విలువైన స్వయం సహాయక రుణాల నగదుచెక్కుల్ని 116 సంఘాలకు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి ఎస్.హెచ్.జీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం తర్వాత మీడియాతో మాట్లాడారు.202526లో లక్షమంది మహిళల్ని పారిశ్రామికవేత్తల్ని చేయాలని, 202627 నాటికి ఆ సంఖ్యను 5 లక్షలకు పెంచాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి సభ్యురాలు ఎంతో పారదర్శకంగా, నిజాయితీతో వ్యవహరించాలని, నియోజకవర్గంలో 4,013 గ్రూపులున్నాయని, ప్రతి సభ్యురాలు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ఆలోచ చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఏ విధంతా తాము తమను మెరుగుపరుచుకుంటే పారిశ్రామికవేత్తలుగా మారతామో సభ్యురాళ్లు ఆలోచించుకోవాలన్నారు. ప్రతి సభ్యురాలికి ప్రభుత్వ పథకాలు.. నిర్ణయాలపై సరైన అవగాహన ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పుచేస్తే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. భవిష్యత్ లో డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలు అవుతారు.. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు మహిళల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్‌లో చట్టసభల్లో మహిళలకు 33 రిజర్వేషన్లు అమలు చేయనున్నారని ప్రత్తిపాటి చెప్పారు.స్థానిక సంస్థలకే పరిమితమైన మహిళా రిజర్వేషన్‌ను కూటమిప్రభుత్వం చట్టసభలకు కూడా వర్తింపచేయనుందని, 2029 ఎన్నికల్లో ఇది తప్పకుండా అమలవుతుందని, డ్వాక్రా సభ్యులు కూడా ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్ర ప్రగతిలో స్త్రీలకు కూడా సరిసమాన ప్రాధాన్యత ఉందని, ఈ ప్రభుత్వం వచ్చాకే ఆడబిడ్డలకు నిజమైన స్వేచ్ఛా, ఆర్థిక స్వాతంత్రం లభించాయన్నారు. డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు,953 మంది యువతులకు కానిస్టేబుల్ ఇచ్చిందన్నారు. ప్రతి రంగంలోనూ మహిళల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం బాగా పెరిగాయన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్‌లో 62 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్. పి.పోలీస్ అధికారులు



**నరసరావుపేట క్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త**

నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషిచేయాలని పోలీసు అధికారులకు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలు ఇచ్చారు.పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారంనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు హామీ ఇచ్చారు.ప్రజల నుంచి ఆర్థిక మోసాలు, కుటుంబ కలహాలు, వ్యక్తిగత సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించి62 ఫిర్యాదులు ప్రజల నుంచి పోలీస్ అధికారులు నమోదు చేసుకున్నారు.ఆయా ఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ కృష్ణారావు అందజేశారు. మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం న్యాయం చేయాలని ఎస్పీ సూచించారు.అదేవిధంగా పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చిన పలు సమస్యలపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. అలాగే సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు పోలీసు సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) జె.వి.సంతోష్, మిగిలిన అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో రెండవ ఈద్గా కబరస్థాన్ ఏర్పాటుకై కలెక్టరు వినతి



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త**

నరసరావుపేట పట్టణంలో రెండవ ఈద్గా, కబరస్థాన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.మాబు మాట్లాడుతూ, నరసరావుపేటలో ముస్లిం మైనార్టీల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ పవిత్ర రంజాన్, బక్రీద్ పండుగ సమయంలో అందరూ కలిసి సామూహికంగా నమాజు చదువుకునేందుకు ఉన్న ఒక్క ఈద్గా మైదానం సరిపోవటం లేదన్నారు. అలాగే, నరసరావుపేట పట్టణం చాలా పెద్దదని, స్థానిక ప్రకాష్ నగర్, రామిరెడ్డి పేట, బాపనయ్య నగర్, హరికృష్ణ నగర్, పెద్ద చెరువు తదితర ప్రాంతాలలో చనిపోయిన ముస్లిం సోదరులను చిలకలూరిపేట రోడ్డులో ఉన్న కబరస్థాన్ దూరంగా ఉండటంతో ఖననం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇందుకుగాను నరసరావుపేటలో మరొక ఈద్గా, కబరస్తాన్ ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆదేశాల మేరకు కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. తాము ఇచ్చిన అర్జీపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. మాబు, అంజిమన్ ప్రెసిడెంట్ షేక్. రహమత్ అలీ, ఎంహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షులు షేక్. జక్రియ, షేక్. కరీముల్లా, షేక్. జాకీర్, గౌస్ పీరా టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పొందిన వాగ్దేవి విద్యార్థులు




**నరసరావుపేట టౌన్, మార్చి 9 ప్రభాతవార్త**

స్థానిక రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కాలేజీలో సోమవారం అద్వైత్ స్కిల్స్ హబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో ఫైనల్ డిగ్రీ చదువుకున్న 120 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు రూ.2 లక్షలు వేతనం ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ మక్కెన అజయ్ తెలిపారు. డిగ్రీ పూర్తయిన వెంటనే శిక్షణలోకి తీసుకోవడం జరుగుతుందని ప్రిన్సిపల్ కె. రాజేంద్రప్రసాద్ తెలిపారు. డిగ్రీ సర్టిఫికెట్లతో పాటు తమ విద్యార్థులకు నూటికి నూరు శాతం ఉద్యోగాలు కల్పించేందుకుఅవసరమైన శిక్షణకళాశాల అందిస్తుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వాగ్దేవి డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరావు, ఒగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణ కిషోర్ అభినందించారు.

## వ్యర్థాల నుంచి సంపదను సృష్టించాలి

### - ఎమ్మెల్యే డా. చదలవాడ



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త**

వ్యర్థాల నుంచి సంపదను సృష్టించడం ద్వారా మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపు నిచ్చారు. వ్యర్థాలతో సంపద సృష్టించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్ లో మెప్మా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొన్నారు.మెప్మా ఆర్పీలకు హోం కంపోస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పూర్వీకులు అనుసరించిన పద్ధతులే నేటికీ ఆదర్శమని అన్నారు. వంటింటి వ్యర్థాలను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం ద్వారా స్వచ్ఛతను పెంపొందించవచ్చని తెలిపారు. తన సొంత నివాసంలో కూడా కూరగాయల తొక్కలు, ఇతర వ్యర్థాలను ఉపయోగించి కంపోస్ట్ తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు చెత్త నుంచి బంగారం తయారు చేసే ప్రక్రియలో భాగంగా ఈ కంపోస్ట్ బిన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.మార్కెట్లో కిలో కంపోస్ట్ ఎరువు ధర సుమారు 300 రూపాయల వరకు ఉందని, ఆర్పీలు మరియు మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయాన్ని పొందాలని సూచించారు. ఉత్పత్తి అయిన ఎరువును విక్రయించడంలో ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుమారు 60 రోజుల్లో ఈ బిన్ల ద్వారా నాణ్యమైన ఎరువు తయారవుతుందని, దీనివల్ల దుర్వాసన రాకుండా మైక్రోబ్స్ సహాయపడతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని అలవరచుకుని నరసరావుపేటను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్ట కిరణ్, క్రాంతి కుమార్,గూడూరు శేఖర్, షేక్ ఖాసిం సైదులు, మున్సిపల్ అధికారులు, మెప్మా పీడీ, ఆర్పీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవకులకు సత్కారం



**రొంపిచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టాభి రామస్వామి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సమాజ సేవకులకు సత్కారం జరిగింది.సంకీర్తనా విభావరి, కోలాటం, జొన్నలగడ్డ శ్రీరామమూర్తి తో పాటు 156 మంది మహిళలని సన్మానించడం జరిగినది. దేవాలయాలలో పాటలు పాడే, భజన చేసే మహిళలకు వివిధ పుణ్యక్షేత్రములలో సేవలు చేసే మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాలు మేళ్లచెరువు ఫౌండేషన్ శ్రీమతి మల్లికాంబ వీరాంజనేయులు,హారిక రాజీవ్ గుప్తా,ఆధ్యాత్మిక సేవా స్రవంతి జల్లి శ్రీనివాసరావు లు నిర్వహించారు. ఆధ్యాత్మిక తరంగిణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్పర్సన్ నాగసరపు సుబ్బరాయగుప్త, కపలవాయి విజయ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులను వారు అభినందించారు. ఆధ్యాత్మిక రంగంలో సేవలు అందించే వారికి ఇటువంటి సత్కారం అందరికీ ఉత్సాహాన్ని,ప్రోత్సాహం అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఊరా భాస్కరరావు, నిడమానూరి సురేంద్ర,లక్ష్మీనారాయణ,వరప్రసాద్,వెంకటరత్నం,బండి కొండారెడ్డి,చంద్రరావు, పల్లపోతు ప్రకాశరావు, జగన్నాథం, శివాంజనేయులు వివిధ దేవాలయాలలో పాటలు పడే మహిళా భక్తులు పుణ్యక్షేత్రాల సేవలు చేసే మహిళలు పాల్గొన్నారు.

## రూపెనగుంట్ల గ్రామంలో సిద్ధి వినాయకుని విగ్రహం ధ్వంసం



**నకరికల్లు ,మార్చి 9 ,ప్రభాతవార్త**

మండలంలోని రూపెనగుంట్ల గ్రామంలో స్వయంభూగా వెలసిన సిద్ధి వినాయక స్వామి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి సమీపంలో ఉన్న స్వామివారి ఆలయంలోకి అర్ధరాత్రి అర్ధరాత్రి వెళ్లి విగ్రహాన్ని పూర్తిగా పగలగొట్టారు. గోనెసంచెలతో విగ్రహాన్ని తగలబెట్టే ప్రయత్నం చేశారు. ధ్వంసం చేసిన విగ్రహాన్ని దేవాలయానికి వెనుక వైపు వేశారు. విగ్రహం దినోత్సవం వెనక ఉన్న అగంతకులు ఎవరు అనేది సస్పెన్స్ గా మారింది. స్వయంభుగా దశాబ్దాల క్రితం వెలిసిన సిద్ధి వినాయకుని విగ్రహం పగలకొట్టడం వలన ఎవరికి ఏ ప్రయోజనం ఉంటుందనేది కోణంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఆంజనేయ స్వామి గుడిలో సైతం సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంలో పోలీసులకు సమయం పట్టే అవకాశం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఇప్పటికే విగ్రహ ధ్వంసం పై నగరికల్లు పోలీసులకు భక్తులు ఫిర్యాదు చేశారు.

## జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో జాతీయ మహిళా దినోత్సవం



**నరసరావుపేట క్రైమ్,మార్చి 9 ప్రభాతవార్త**

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు ఆర్ కనకదుర్గ పద్మజ, రవాణాశాఖ ఏవోగా పనిచేస్తున్న శ్యామలతలను రవాణా శాఖ అధికారి శివ నాగేశ్వరరావు సత్కరించారు. వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ కొరకు సామాజిక సేవ చేస్తూన వారి సేవలు అభినందనీయమన్నారు. పలనాడు జిల్లా రహదారి భద్రత కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్న ఆర్ కనకదుర్గ పద్మజతో పాటు శ్యామలత నిర్వహిస్తున్న విధులు ప్రశంసనీయమన్నారు. మహిళలు ఇరువురు సేవలు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు .వారు వివిధ రంగాల్లో చేస్తున్న సేవలను గుర్తించి వారికి సముచితమైన గౌరవం ఇవ్వాలి అనే భావంతోనే రవాణా శాఖ ఈ కార్యక్రమం నిర్వహించిందని పల్నాడు జిల్లా అధికారి శివ నాగేశ్వరరావు తెలిపారు. ఇరువురిని ఘనంగా దృశ్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళల అందిస్తున్న సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సూపరిండెంట్ సురేష్ కార్యాలయం సిబ్బంది రాజీవ్, విజయ్,లీలా మోహన్ పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి కళాకారుడు కడియం పుల్లారావు మృతి

**క్రోసూరు, మార్చి 9 ,ప్రభాతవార్త**

క్రోసూరు మండల పరిధిలోని బయ్యారం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజానాట్యమండలి మరియు రంగస్థల కళాకారుడు కడియం పుల్లారావు (80) సోమవారం గుండెపోటుతో మరణించారు. పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ, మాజీ టిడిపి కృష్ణాజిల్లా నాయకులు మరియు రంగస్థల కళాకారుల సంఘం నాయకులు బొబ్బిలిపాటి సాయి, పెదకూరపాడు నియోజకవర్గ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు వెంప లక్ష్మి, జ్వాలయ నరసింహారావు, భవిరిశెట్టి హనుమంతరావు, తోట మోహన్‌రావు, కళాభిమాని రమేష్, మాజీ సర్పంచ్ రాజేంద్రప్రసాద్, తోట రాఘవయ్య, శివన్నారాయణ తదితరులు ఆయన భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పుల్లారావు మృతి కళారంగానికి తీరని లోటని తెలిపారు. ప్రజానాట్యమండలిలో పనిచేస్తూ రంగస్థల కళాకారుడిగా అనేక నాటకాలలో తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని పేర్కొన్నారు.సత్యహరిచంద్ర, గయోపాఖ్యానం, శ్రీకృష్ణ రాయబారం వంటి నాటకాలలో వివిధ పాత్రలు పోషించి ప్రతి పాత్రకు ప్రాణం పోసేలా నటించి కళాభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.

## క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొన్న 'కన్నా'



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సత్తెనపల్లి పట్టణం శరభయ్య హై స్కూల్ గ్రౌండ్ నందు బాబీ మెమోరియల్ సత్తెనపల్లి క్రికెట్ లీగ్2026సీజన్ 5టోర్నమెంట్ ని ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు. తెలియజేసిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

## నూతన వ్యాపార ప్రారంభోత్సవం



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

సత్తెనపల్లి మెయిన్ రోడ్ గడియార స్తంభం వద్ద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆరెంజ్ న్యూ లుక్ ఫ్యాషన్ రెడీమేడ్ షోరూం ప్రారంభోత్సవకార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డుకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే 'కన్నా'



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

రెంటపాళ్ళ గ్రామం నందు మక్కపాటి వారి వివాహ రిసెప్షన్ వేడుకకు శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. వివిధ హోదాలో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మండల గ్రామ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



**రాజుపాలెం, మార్చి 9, ప్రభాతవార్త**

రాజుపాలెం మండలం గణపవరం గ్రామం నందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 97వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని.స్వామి క్రమంలో రాజుపాలెం ఎస్సై మణికృష్ణ, తమ సిబ్బందితో కలసి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా బందోబస్తు నిర్వహించారు, వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## 11న వైకాపా ఎస్సీసెల్ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో అత్యంత కీలకమైన ఎస్సీ సెల్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని ఈనెల 11వ తేదీన కాకినాడలోని సూర్య కళామందిరం నందు నిర్వహించనున్నట్లు ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలక జయపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జె.ఆర్ సుధాకర్ బాబు గారు మరియు కొమ్మూరి కనకరావు ఆధ్వర్యంలో పార్టీ అనుబంధ సంఘాలన్నింటిలో ఎస్సీ సెల్ విభాగం ముందంజలో ఉండటం హర్షదాయకమన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న దళితులకు నామినేటెడ్ పదవులతో పాటు రాజకీయంగా, సామాజికంగా విశేష ప్రాధాన్యతనిచ్చారని కొనియాడారు.ఈ సమావేశానికి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు,అధికార ప్రతినిధులు,జిల్లా మరియు నియోజకవర్గ అధ్యక్షులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. 2029లో జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమరోత్సాహంతో పని చేయాలని ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలక జయపాల్ పిలుపునిచ్చారు.

## రంజాన్ తోఫా పంపిణీలో ఎమ్మెల్యే 'కన్నా'



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షలు పాటించడం గొప్ప విషయంప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలుసత్తెనపల్లి పట్టణం నందు. ముస్లిం పేదలకు. సత్తనపల్లి ఎంస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన.రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న.సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు.కన్నా లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు .

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన



**సత్తెనపల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా స్కూల్ విద్యార్థినిలకు కాలేజీ విద్యార్థినిలకు నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలలో సత్తనపల్లి పట్టణంలోని హోలీ ఫ్యామిలీ స్కూల్లో 7 వ తరగతి చదువుతున్న దీ. నిహారిక చిత్రలేఖనం పోటీల్లో జిల్లాలో మొదటి స్థానం మరియు ప్రగతి డిగ్రీ కాలేజ్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న కె శ్రీ రమ్య వ్యాసరచన పోటీలలో జిల్లాలో మొదటి స్థానం సాధించారు. వారిరువురికి ఈరోజు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ప్రశంసా పత్రాలను అందించారు. సత్తెనపల్లి పట్టణ సిఐ నాగమల్లేశ్వరరావు , ఎస్సై పవన్ కుమార్ అభినందించారు .

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చిలకలూరిపేట, మార్చి 9, ప్రభాతవార్త**

పట్టణంలోని బీసీ మహిళల హాస్టల్ లో ఆదివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ముక్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరయ్యారు. ప్రముఖ శ్రీవాద రచయిత్రి గంగవరం సునీత ముక్య వక్తగా హాజరై మాట్లాడారు.స్త్రీకి సమానత్వం ఉందని చెబుతున్నారు గానీ అది ఎక్కడ కనిపించదతమిలేదన్నారు. తమ మనుగడ కోసం మహిళలు వుద్యమించాలన్నారు. ఇప్పుడు వస్తున్న స్త్రీవాద సాహిత్యాన్ని చదవాలని తెలిపారు. చైర్మన్ రాజాని మాట్లాడుతూ మహిళలు ఆత్మన్యూనత విడనాడాలన్నారు. ఈ కార్యక్రమానికి గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయురాలు భూలక్ష్మి, సాయిప్రసంతి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షేక్ అమీనా, బి.సి. మహిళా హాస్టల్ వార్డన్ దుర్గాదేవి,బిసి బాయ్స్ హాస్టల్ వార్డన్ గుర్రం కృపావతి నీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.అజయ్ బాబు, డా. చుక్క విన్సెంట్ పాల్, ఉపాధ్యయులు కుమార్, దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

6MN 8_6MN 8.qxd 3/10/2026 1:51 AM Page 1



## ఎల్‌వీపీఈఐ గ్లాకోమా కంటి వ్యాధిపై అవగాహన ర్యాలీ

విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :ప్రపంచ గ్లాకోమా వారోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలోకోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ నుండి తాడిగడప సెంటర్ వరకు పిన్నలను పెద్దలను ఇరువురిని రహస్యంగా ప్రభావితం చేసే గ్లాకోమా కంటి వ్యాధిపై అందరికి అవగాహన కలిగించుటకు అవగాహన ర్యాలీ నడకను సుమారు సుమారు 250 మందితో వరల్డ్ గ్లాకోమా అసోసియేషన్ (డబ్ల్యూజీఏ) వరల్డ్ గ్లాకోమా పేషెంట్స్ అసోసియేషన్ (డబ్ల్యూజీపీఏ) వారి ప్రేరణతో వరల్డ్ గ్లాకోమా వారోత్సవంలో ఎల్.వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల (ఎల్‌వీపీఈఐ) నిర్వహించినదని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల డాక్టర్ కీర్తి చాబ్రా, గ్లాకోమా కన్సల్టెంట్ డాక్టర్ కీర్తి చాబ్రా తెలిపారు. అంధులుగా మారటం మొదలైతేనే ఈ వ్యాధిని గుర్తించటం జరుగుతుందని, 2040 నాటికి 76 మిలియన్ల నుండి 111.8 మిలియన్లకు గ్లాకోమా రోగుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ అంచనాలు చెపుతున్నాయన్నారు. రోగికి సరియైన అవగాహన లేకపోవటం వలన గ్లాకోమా చాలా ప్రమాదకరమైన పరిస్థితిగా మారుతుందన్నారు. ఈ వ్యాధిని ఎదుర్కోవడంలో ముందస్తుగా గుర్తించడం, నివారణ మరియు చికిత్స కీలకమైన అంశాలన్నారు.

## పేదలవిద్య,ఆరోగ్యానికి కూటమిప్రభుత్వ కృషి

కంకిపాడు మార్చి9,ప్రభాతవార్త : పేదలవిద్య ఆరోగ్యానికి కూటమిప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్యే బోడేప్రసాద్ తెలిపారు.పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మండలం ఉయ్యూరు పట్టణంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో లింగమూర్తి జ్ఞాపకార్థం దాత సాంబశివరావు 3లక్షల నిథులతో నిర్మించిన రేకులషెడ్డు,దాత కంచర్ల గంగాథరరావు సుమారు లక్షన్నర విలువచేసే 11బెడ్‌లను ప్రభుత్వ నిథులతో నిర్మించిన ఎక్స్‌రేరూమ్‌ను ఎమ్మెల్యే బోడేప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వం పేదలవిద్య,ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందజేస్తుందన్నారు. ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు ఉన్నాయని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 14సం.లు నిండిన బాలికలకు హెచ్‌పివి టీకా తప్పనిసరి

పెనమలూరు మార్చి9,ప్రభాతవార్త : పెనమలూరులో ప్రైమరీహెల్త్ సెంటర్‌నందు క్యాన్సర్ నివారణకు 14సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పివి టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ఎంతో విలువచేసే టీకాను కూటమిప్రభుత్వం ఉచితంగా బాలికలకు అందజేస్తుందన్నారు.స్త్రీ సంక్షేమానికి పెద్దపీటవేస్తూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక కేంద్రాలలో టీకాలు అందుబాటులో ఉన్నాయని 14సంవత్సరాల వయసున్న బాలికల తల్లిదండ్రులు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.పెనమలూరు పీహెచ్‌సీలో 700మందికి వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనమలూరు వైద్యాధికారులు, సాయిలలిత,బిజిలి శ్రీనివాస్,సర్పంచ్ లింగాల భాస్కర్,తెదేపా నాయకులు మారుపూడి థనకోటేశ్వరరావు, కోయా ఆనంద ప్రసాద్,సంఘపు రంగారావు,తోటకూర ఉదయభాస్కర్,ఎం.విజయేంద్ర కుమార్,కె.సురేష్, యలమంచిలి ప్రసాద్,బొమ్మిడి అన్నపూర్ణ,గూడవల్లి పూర్ణ కూటమినాయకులు పాల్గొన్నారు.

## అమెజాన్ సెల్లర్లకు అదిరిపోయే కానుక

విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :దేశవ్యాప్తంగా ఉన్న లక్షల సంఖ్యలో ఉన్న విక్రేతల వ్యాపార వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో అమెజాన్ ఇండియా ఫీజుల తగ్గింపుపై చారిత్రాత్మక ప్రకటన చేసి, గత ఏడాది ఫీజు సవరణను మరింత విస్తరిస్తూ, 2025లో 1.2 కోట్ల ఉత్పత్తులకు మాత్రమే ఉన్న జీరో రిఫరల్ ఫీజు సౌకర్యాన్ని ఇప్పుడు 10 రెట్లు పెంచి, వెయ్యి లోపు ధర కలిగిన 12.5 కోట్ల ఉత్పత్తులకు వర్తింపజేస్తోంది. ఈ వెసులుబాటు సుమారు 1,800 కంటే ఎక్కువ కేటగిరీలలో దీనితో పాటు, మూడు వందల లోపు ధర కలిగిన ఉత్పత్తులపై ఈజీ షిప్ ఫీజును 20 శాతం కంటే ఎక్కువ తగ్గించింది. సవరించిన ఫీజులు మార్చి 16 నుండి అమలులోకి రానున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన పదవతరగతి సిబిఎస్‌ఈ పరీక్షలు

పెనమలూరు మార్చి9,ప్రభాతవార్త : పదవతరగతి సిబిఎస్‌ఈ పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిసాయి.సంవత్సరమంతా విద్యను అభ్యసించి అయిపోయింది అంటూ ఊపిరి పీల్చుకున్నారు.వీరికి ఉన్న 5 సబ్జెక్టులలో గణితపేపర్ కష్టంగా ఉందని విద్యార్థులు బాధను వ్యక్తం చేస్తున్నారు.ఎస్‌ఎస్‌సి పరీక్షలు 16నుండి ప్రారంభమవుతుండగా వారు సిద్ధపడుతున్నారు.

## వాహన బీమా పోర్ట్‌ఫోలియోను విస్తరించిన అమెజాన్ పే

విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :

హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో, అకో, ఐసీఐసీఐ లాంబార్డ్‌ల భాగస్వామ్యంతో నగదు రహిత క్లెయిమ్‌లు భారతదేశ వ్యాప్తంగా తన వాహన బీమా పోర్ట్‌ఫోలియోను విస్తరించినట్లు అమెజాన్ పే ఈరోజు ప్రకటించింది. హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో, అకో, ఐసీఐసీఐ లాంబార్డ్‌లతో భాగస్వామ్యం ద్వారా కార్లు, ద్విచక్ర వాహనాలపై తక్కువ ధరలను విస్తరించి దేశవ్యాప్తంగా కవరేజీని అందిస్తుంది. దేశవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ద్విచక్ర వాహన యజమానులు, 30 మిలియన్ల కార్ల యజమానులు ఇప్పుడు అమెజాన్ పే ద్వారా నేరుగా వాహన బీమా కోసం సరైన ప్రణాళికను కనుగొనవచ్చు, వారి వాహనాలకు సరళీకృత పద్ధతిలో బీమాను పొందవచ్చు.

## వైసిపి మండల ఎస్టీసెల్ అధ్యక్షుడిగా మూడు రవికుమార్ నియామకం

ఎ కొండూరు, మార్చి 9, ప్రభాతవార్త : ఎ కొండూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మూడు రవికుమార్‌ను పార్టీ అధిష్టానం నియమించినట్లు మూడు రవిశంకర్ సోమవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవికుమార్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు అభివృద్ధికి గిరిజనుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలను వమ్ము చేయకుండా నమ్మకంతో నిబద్ధతతో పనిచేస్తానని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్‌కు తిరువూరు నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌లకు మూడు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏ డబ్ల్యు ఎస్ గ్లోబల్ సర్టిఫికేషన్ శిక్షణ ప్రారంభం

మైలవరం, మార్చి 9, ప్రభాతవార్త :స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సి ఎస్ ఈ (ఏఐ ఎం ఎల్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, సిఇఆర్టి ఎడ్యుకేషన్ సంస్థ సౌజన్యంతో ఆరు రోజుల పాటు సాగే "ఆస్ గ్లోబల్ సర్టిఫికేషన్ "హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మార్చి 14 వరకు కొనసాగే .. ఈ శిక్షణలో విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్ మరియు సంబంధిత టెక్నాలజీలపై లోతైన అవగాహన పెంపొందించుకోనున్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్లతోనే మెరుగైన ఉపాధి కార్పొరేట్ ట్రైనర్ రాజేష్ ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న సీఈఆర్టీ ఎడ్యుకేషన్ కార్పొరేట్ ట్రైనర్ రాజేష్ మాట్లాడుతూ, ప్రస్తుత అంతర్జాతీయ సాఫ్ట్వేర్ మార్కెట్లో గ్లోబల్సర్టిఫికేషన్లు దిక్సూచి వంటివని పేర్కొన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యాలు కలిగిన వారికి ప్రపంచ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని, విద్యార్థులుఖీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. నైపుణ్యాల ధృవీకరణ "ఒక విద్యార్థికి సబ్జెక్టుపై ఎంత పట్టు ఉందో గ్లోబల్ సర్టిఫికేషన్ ఒక ప్రామాణిక సాక్ష్యంగా నిలుస్తుంది. ఇది ఇంటర్వ్యూలలో ఇతర అభ్యర్థుల కంటే మిమ్మల్ని ముందంజలో ఉంచుతుంది. క్లౌడ్ కంప్యూటింగ్ భవిష్యత్తు గురించి ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచంలోని డేటా అంతా క్లౌడ్ వైపు మళ్లుతోంది. రాబోయే ఐదేళ్లలో ప్రతి పరిశ్రమ (బ్యాంకింగ్, హెల్త్కేర్, ఈకామర్స్) క్లౌడ్సాంకేతికతపైనే ఆధారపడుతుంది. కాబట్టి క్లౌడ్ ఆర్కిటెక్ట్స్ మరియు డెవలపర్లకు భవిష్యత్తులో తిరుగులేని డిమాండ్ ఉంటుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం థియరీకి పరిమితం కాకుండా, ఈ 6 రోజుల శిక్షణలో ఖీహ్యాండ్స్ ఆన్ఖీ అనుభవాన్ని గడించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీ విభాగాధిపతి డా. పి. రత్న కిషోర్, సిఎస్‌సిఈ (ఏఐ ఎం.ఎల్) విభాగాధిపతి డా.ఎస్.జయప్రద, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డా. సాతులూరి నాగాంజనేయులు, ఎం. విజయ్ కుమార్, ఎం. రాజేష్ రెడ్డి, ఎం. పృథ్వీ రాజ్, ఐటీ విభాగపు అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షల పై స్పందించక పోవడం అన్యాయం..

మంగళగిరి, మార్చి 9, ప్రభాతవార్త: తాడేపల్లి పట్టణం బ్రహ్మానందపురంలో ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు 460 రోజులుగా నిర్విరామంగా దీక్షలు నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ అన్నారు. రాజధాని నడి బొడ్డున పేద వర్గాలకు చెందిన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి వారిపై కనీసం సానుభూతి కనికరం లేదని విమర్శించారు. పేదల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం పేద కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయం అన్నారు. ఎప్పటికైనా స్పందించి మానవత్వంతో ముందుకొచ్చి పేద వర్గాల కార్మికుల సమస్యలను వెంటనే వెంటనే పరిష్కరించాలని కోరారు. అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన మనుగడ జీవించే హక్కు కల్పించి వారికి సామాజిక భద్రతకు రక్షణ కల్పించాలని నాగరాజు మాదిగ ప్రభుత్వానికి విజ్ఞప్తి

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

### - రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం
### - మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్న మంత్రి లోకేష్





మంగళగిరి, మార్చి 9, ప్రభాతవార్త:మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నెరవేర్చారు. తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి లోకేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తాడేపల్లిలో ప్రకాశం బ్యారేజీ దిగువన 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీల వరకు కృష్ణా నది కుడివైపు రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడను నిర్మించనున్నారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్..

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లోకేష్ పెద్దపీట వేశారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కు కేవలం ఏడాది కాలంలోనే రూ.294.20 కోట్ల పరిపాలన అనుమతులు సాధించడమే కాకుండా టెండర్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. భవిష్యత్ లో భారీ వరదలను దృష్టిలో పెట్టుకుని 15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా పటిష్టమైన డిజైన్ తో రిటైనింగ్ వాల్ ను నిర్మించనున్నారు. కేవలం సాధారణ గోడ కాకుండా భూమి లోపల 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, పైల్ రాఫ్ట్ సాంకేతికతతో భూకంపాలను, నీటి ఉధృతిని తట్టుకునేలా నిర్మించనున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తైతే సుందరయ్య నగర్, మహానాడు కాలనీ వంటి లోతట్టు ప్రాంతాల్లో నివసించే దాదాపు 50వేల మంది ప్రజలు వరద భయం నుంచి శాశ్వతంగా విముక్తి పొందుతారు. అమరావతి రాజధాని పరిధిలోని కీలక ప్రాంతాలకు, జాతీయ రహదారి65కు రక్షణగా రిటైనింగ్ వాల్ నిలవనుంది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, తాడేపల్లి టౌన్ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేయించాలి

కొల్లిపర, మార్చి 9, ప్రభాతవార్త:క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా 14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు.సోమవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో హెచ్‌పివి వ్యాక్సిన్‌పై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ సర్వైకల్ వ్యాక్సిన్ వేయడం వలన క్యాన్సర్ బారిన పడే ప్రమాదం తప్పుతుందన్నారు.మార్చి నెల నుండి 3 నెలల పాటు మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వా క్సిన్ వేయడం జరుగుతుందని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని వచ్చి సర్వైకల్ వ్యాక్సిన్ వేయించేలా మండల స్థాయి అధికారులు సహకరించాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో ఎంపిడివో విజయలక్ష్మి,డిప్యూటీ తహశీల్దార్ రాజేష్,డిప్యూటీ ఎంపిడివో భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వేతో ప్రజలకు మేలు

కొల్లిపర, మార్చి 9, ప్రభాతవార్త:ఏకీకృత కుటుంబ సర్వే కార క్రమం ద్వారా ప్రజల సంక్షేమం నెరవేరుతుందని డిప్యూటీ ఎంపిడివో దానయ్య చెప్పారు.సోమవారం మండలంలోని చెముడుబాడు,తూములూరు గ్రామాలలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు పొందవచ్చన్నారు.ప్రతి కుటుంబం బెనిఫిట్ కార్డు పొందేందుకు సర్వే కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు.ఈ సర్వేకు ప్రజలకు సహకారం అందించాలని ఆయన కోరారు.ఆధార్‌కార్డు,మొబైల్ ఫోన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.ప్రజల నుంచి సేకరించిన పూర్తి వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సిన బాధ్యత సచివాలయం సిబ్బందిపై ఉందని డిప్యూటీ ఎంపిడివో దానయ్య వివరించారు.

## పేకాటలో 6గురు అరెస్ట్

కొల్లిపర, మార్చి 9, ప్రభాతవార్త:మండలంలోని కమతంవారిపాలెంలో పేకాట ఆడుతున్న 6గురిని అనెస్టు చేసినట్లు కొల్లిపర ఎస్ఐ ప్రసాద్ సోమవారం తెలిపారు.రూ.2800 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.పేకాటలు ఆడటం చట్ట రీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలి

కొల్లూరు, మార్చి 9 (ప్రభాతవార్త) : బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా కొల్లూరు 6వ అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కుల పరిరక్షణ అనే అంశాలపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలన్నారు. బాలికలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నారు. ఆడ పిల్లల్ని చదివించడం వలన భవిష్యత్తులో తన కాళ్ళ మీద వారు నిలబడతారన్నారు. కిశోర బాలికలకు యుక్త వయస్సు వచ్చే వరకు వివాహాలు జరపరాదన్నారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఫోక్సో చట్టం, గృహ హింస కేసు నమోదు తదితర చట్టాలను కఠినతరంగా అమలు చేస్తుందన్నారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను గురించి బాలల హక్కులను గురించి తల్లులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సత్యవతి, అపర్ణ, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గ పరిశీలకునిగా గెడ్డటి సురేంద్ర

తెనాలి టౌన్ మార్చి9(ప్రభాతవార్త):మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకునిగా తెనాలి పట్టణానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు గెడ్డటి సురేంద్రను,నియమించారు. సురేంద్ర ప్రస్తుతం గుంటూరు జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.పార్టీ స్థాపించిన నాటి నుండి అంకితభావంతో పార్టీకి విధేయుడిగా సేవలందిస్తూ, పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ,వైసిపి సీనియర్ నాయకునిగా,పార్టీ అధినేత వైయస్ జగన్ చేత బాపట్ల నియోజకవర్గ పార్టీ పరిశీలకునిగా నియమింపబడటం సురేంద్ర పనితనానికి నిదర్శనమని, అలాగే రాబోయే రోజుల్లో సురేంద్ర మరింత పెద్ద పదవిలో తన సేవలను కొనసాగించాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా,గెడ్డటి సురేంద్ర మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ, వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ పరిశీలకునిగా నియమింపబడినందుకు ముందుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా పార్టీకి విధేయుడిగా పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను బాధ్యతగా నిర్వర్తిస్తూ అలాగే నేటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా పలువురు,వైసిపి సీనియర్ నాయకులు, జలగం రామకృష్ణ, షేక్ దుబాయ్ బాబు,గట్టేటి బాలయ్య, షేక్ మీరావలి,అక్కిదాసు కిరణ్ కుమార్, కామేపల్లి లక్ష్మయ్య, షేక్ ఖదీర్, షేక్ పెచ్చింగ్ సుభాని, ధరణికోట మల్లికార్జునరావు,లు బాపట్ల ఇంచార్జి గానియమితులైన సురేంద్ర ను అభినందించారు.

## స్కానింగ్ సెంటర్స్ కి రిజిస్ట్రేషన్ తప్పనిసరి:ఉప వైద్యాధికారి అన్నపూర్ణ

తెనాలి మున్సిపాలిటీ మార్చి9(ప్రభాతవార్త): జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యాలయం సోమవారం,ఫైర్ పర్సన్ డా. ఈరుగుల అన్నపూర్ణ,ఆధ్వర్యములో లింగనిర్ధారణ చట్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. గర్భస్త లింగ నిర్ధారణ నేరమని ఇది చట్టరీత్యా శిక్ష అర్హమైన నేరమని,లింగ వివక్షను నిర్మూలించటానికి పిసిపిన్డిటి చట్టాన్ని కఠినముగా అమలు చేయబడుతుందన్నారు. స్కానింగ్ సెంటర్స్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని,అవసరమైన రికార్డ్స్ నిర్వహించాలని, చట్టానికి విరుద్ధముగా వ్యహరించితే కఠినచర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. స్కానింగ్ చార్జ్ ధర పట్టిక హాస్పిటల్లో తప్పనిసరిగా ఉండాలని, ఎవరైనా స్కానింగ్ చేసి పుట్టబోయే బిడ్డ లింగం గురించి చెపుతున్నారా అని ప్రతి నెల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం లో కమిటీ సభ్యులు డా. హరిణి, పెనుగొండ వెంకటేశ్వరరావు, నాళం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. మరియు ప్రభుత్వం వారి ఆదేశం మేరకు తెనాలి డివిజన్ ఉన్న ప్రవేట్ హాస్పిటల్స్, క్లినిక్స్, డిస్పెన్సరీలు, ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్స్ అన్ని కూడా తప్పనిసరిగా ఏబిడిఎం పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నది ప్రభుత్వం వారి ఆదేశమని కావున ప్రతి ఒక్కరు వెంటనే ఏబిడిఎం పోర్టల్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేరీ మరియు హెల్త్ ఫేసిలీ రిజిస్టరీ నమోదు చేసుకోవాలని సూచించారు.

## యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన రంజితకు ఘనసత్కారం

పెదనందిపాడు మార్చి 9 (ప్రభాతవార్త) పట్టుదల క్రమశిక్షణ అంకితభావం తో కృషి చేస్తే యువత సాధించలేనిది ఏది లేదని. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం పూర్తి చేసి ఆ యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించిన పెదనందిపాడు కు చెందిన లావు రంజిత అన్నారు. ఇటీవల ఆ యూనివర్సిటీలో జరిగిన స్నాత కోత్సవములో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న లావు రంజిత్ మాట్లాడుతూ సోమవారం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ( అశోక పాఠశాల పూర్వ విద్యార్థి) తను చదువుకున్న పాఠశాలలో సత్కారం పొందటం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. అశోక పాఠశాల కరస్పాండెంట్ సెక్రెటరీ పోపూరి లక్ష్మీ మ్నారాయణ డైరెక్టర్ నాగేశ్వరమ్మ పలువురు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ సందర్భంగా రంజితను ఘనంగా సత్కరించారు. అనంతరం లక్ష్మీ మ్నారాయణ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల కాలంలో తమ పాఠశాలలో విద్యనభ్యసించి న ఎందరో విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడటం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థి లావు రంజితను సత్కరించటం తమ పాఠశాల నిర్వహణకు శుభ సూచకమన్నారు. నేటి విద్యార్థులు రంజితను స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ స్థానాలకు ఎదిగి తమ తల్లిదండ్రులకు తాము విద్యనభ్యసించిన ఈ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టు గుద్దుకొని మృతి చెందిన కిషోర్ బాబు

పెదనందిపాడు మార్చి 9 (ప్రభాతవార్త) పెదనందిపాడు లోని ఆయిల్ మిల్లులో పనిచేస్తున్న టి కిషోర్ బాబు(28) సోమవారం ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామమైన పర్చూరు మండలం ఇనగల్లు కు తిరిగి వెళుతున్న సమయంలో పెదనందిపాడు దాటిన తరువాత గార్లపాడు అడ్డరోడ్డు వద్ద తన ద్విచక్ర వాహనం అదుపుదప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొట్టడంతో రోడ్డు సైడ్ కాలువలోకి పడిపోయాడు. ప్రమాదం తెలుసుకున్న వ్యక్తులు గాయపడి పడి ఉన్న కిషోర్ బాబుని ప్రవేట్ వాహనం లో ప్రత్తిపాడు ప్రభుత్వ హాస్పటల్ కు తరలించగా మృతి చెందినట్లు తెలిసింది. పెదనందిపాడు ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కిషోర్ బాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు

## నేడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుంటూరు రాక..

వట్టిచెరుకూరు, మార్చి 9, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరుకు వస్తున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో గల శ్రీ కన్వర్షన్ హాల్ నందు నేటి సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. జగనన్న ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా చిల్లీస్ హోటల్ వద్ద నుండి శ్రీ కన్వెన్షన్ హాల్ కు చేరుకుంటారని వివరించారు. కావున ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ, డివిజన్ స్థాయిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యక్రమంలో పాల్గొని చిల్లీస్ హోటల్ వద్ద జగనన్నకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ కన్వర్షన్ హాల్లో రంజాన్ మాసం సందర్భంగా జరిగే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జలవనరుల శాఖ లస్కర్ల రోజువారీ వేతనాల పెంపు..

వట్టిచెరుకూరు, మార్చి 9, ప్రభాతవార్త : రాష్ట్రంలోని జల వనరుల శాఖలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న లస్కర్లకు రోజువారి వేతనాలు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని మండలంలో లస్కర్ గా విధులు నిర్వహిస్తున్న సాంబశివరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న లస్కర్లకు రోజువారి వేతనం రూ. 350 నుంచి రూ.550కి పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతుపై పనిచేస్తున్న లస్కర్లు చాలాకాలంగా తమ వేతనాలు పెంచాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ వచ్చా రని, మా వినతిని పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం, వేతనాల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి వేతనాలు పెంచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ పరిధిలోని సీఏడీఏ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసిందని, పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని కూడా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ స్పష్టం చేశారని చెప్పారు. వేతనాల పెంపుతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రోత్సాహం అందించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారని పేర్కొన్నారు. గతంలో రూ.350లు రోజువారి వేతనంగా ఉండడంతో కుటుంబ జీవనం చాలా కష్టంగా ఉండేదని వివరించారు. ఎన్నో ఏళ్లుగా జలవనరుల శాఖలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ తో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

## సమన్వయంతో అధికారులు ప్రజాసమస్యలను పరిష్కరించాలి

భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 9, ప్రభాతవార్త:మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎంపిపి దావులూరి లలితకుమారి అన్నారు.సోమవారం జరిగిన భట్టి ప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లలితకుమారి కోరారు.మండల ఉపాధ్యక్షుడు కె.పిచ్చియ్య శాస్త్రి మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు రూ.70 లక్షల నిధులు వెనక్కి వెళ్ళినందున భట్టి ప్రోలు మండలం అభివృద్ధి కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా ఎందుకు జరిగిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.స్పందించిన ఎంపిడివో రమణ మాట్లాడుతూ తన హయాంలో జరిగిన వాటికి సమాధానం చెప్పగలనని ఏడాది కాలంలో ఆయా ఎంపిటిసిల ద్వారా కోటి రూపాయల అభివృద్ధి పనులు చేయించామని చెప్పారు. అయితే గతంలో నిధులు వెనక్కి మళ్ళినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదో వెల్లడించాలన్నారు.బెల్ట్‌షాపుల వ్యవహారంపై ఎంపిటిసి కౌతరపు పద్మావతి ప్రశ్నించగా ఎక్సైజ్‌శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వ్యవహారం తమ దృష్టికి రాలేదని బదులిచ్చారు.వైద్యం,ఇరిగేషన్,డ్వాక్రా,ప్రొహిబిషన్,వ్యవసాయ శాఖల అధికారులు వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దర్మరక్షణకు పాటుపడాలి

భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 9, ప్రభాతవార్త:కుల బేధాలు లేకుండా ఐక్యతతో ముందుకు సాగుతూ హిందూ దర్మరక్షణకు పాటుపడాల్సిన బాధ్యత హిందువులపై ఉందని బాపట్ల జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ చెప్పారు.సోమవారం జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు ప్రతి దేవాలయంలో వసంత నవరాత్రులు జరపాలని కోరారు.భజన సంకీర్తనలు,సత్సంగాలు,సాంస్కృతిక,శోభాయాత్రలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ హేమశంకరరావు,కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,ముద్దా లీలామోహనరావు,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అజయ్‌కుమార్ విజయంతో అభినందన

రేపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:అంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భారత న్యాయవాదుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో భారత న్యాయవాదుల సంఘం రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను నిర్వహించారు.ఐఎల్ రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌డి.ఎం.రబ్బాని మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ 2129 ఓట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు.అఖిల భారత స్థాయిలో బార్ కౌన్సిల్ చరిత్రలో భారీ మెజారిటీ సాధించిన ప్రథమ వ్యక్తిగా రికార్డు సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది,న్యాయవాదులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు భూషణం, డి.సాంబశివరావు, అనగాని శ్రీనివాసమూర్తి, పి.నాగాంజనేయులు,వై.సాంబశివరావు, ఖాసిం,ఖాదర్,జి.రామారావు,కె.వాణి,రవి,ఉప్పాల శ్రీనివాసరావు, పవన్‌కు మార్, ఎన్.వెంకటేశ్వరరావు,సౌమ్య,ఎం.కృష్ణారావు,కోటి తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గిరాల్లో అన్న క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి లోకేష్

తాడేపల్లి,మార్చి 9,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల్లో అన్న క్యాంటీన్ ను విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.రూ.61లక్షల నిధులు వెచ్చించి అన్న క్యాంటీన్ నూతన భవనాన్ని నిర్మించారు.ముందుగా దుగ్గిరాల చేరుకునన మంత్రి నారా లోకేష్ కు టిడిపి నాయకులు,స్థానికులు ఘనస్వాగతం పలికారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అక్షయపాత్ర సిబ్బందితో కలసి మంత్రి లోకేష్ సామాన్య ప్రజానీకానికి భోజనం

